నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 25, మే 2024
పేజీలు: 04



# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలి

- ఈ సీటు మళ్లీ బీఆర్ఎస్‌దే..
- ప్రతి గ్రాడ్యుయేట్ గడప తట్టండి
- కాంగ్రెస్ వద్దంటున్న ప్రజలు
- హైదరాబాద్ విషయంలో కుట్రలు
- హైదరాబాద్ లేని తెలంగాణా తలలేని మొండెం లాంటిది
- మళ్లీ మరో 10ఏళ్ళు ఉమ్మడి రాజదానిగా చేసే కుట్ర
- రైతు బిడ్డను గెలిపించండి
- మధిర నియోజకవర్గంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశానికి భారీగా హాజరైన పట్ట భద్రులు
- మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు, నామ, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు

2వ పేజీలో..






# డిసీసీని మారుస్తారా?


2 లో..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫామ్‌లు ఇచ్చేది నేనే అని ఎమ్మెల్యే అనడంతో అందరిలో ఉత్కంఠ
- కొత్త డిసిసి అధ్యక్షుడు ఎవరనే దానిపై జోరుగా చర్చ

## నేటితో ముగియనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ

# ఉప ఎన్నికల ప్రచారం

**27న పోలింగ్.. ఉద్యోగులకు సెలవు..**




(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) మే 24:

**వరంగల్-ఖమ్మం-నల్లగొండ** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం నేడు శనివారం సాయంత్రం 4గంటలకు ముగిసిపోనుంది. ఈ నెల 27న పోలింగ్ జరుగనుండటంతో పోలింగ్‌కు 48గంటల ముందే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారం నిలిపివేయాల్సి వుంది. నేడు చివరి ఒక్కరోజు మాత్రమే ప్రచారానికి సమయముండటంతో అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో 52మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 4,61,806 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్), బీఆరెస్ నుంచి ఎనుగుల రాకేశ్‌రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడు అశోక్‌లు పోటీ పడుతున్నారు. ఆయా పార్టీల తరుపునా ఇప్పటికే మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు జోరుగా ప్రచారం నిర్వహించారు.

**పోలింగ్ రోజు ఉద్యోగులకు సెలవు..**

ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ మిగతా 2లో..

# కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి







**బోనకల్లు ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మాగి ముఖేష్, మే 24:**

గ్రాడ్యుయేట్ సోదరులు తమ ఓటే ఆయుధంగా మల్చి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అబద్ధాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రులకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం బోనకల్ లో పట్ట భద్రులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.సమాజానికి సేవ చేయాలనే తలంపుతో వచ్చిన రాకేష్ రెడ్డి ని దండిగా దీవించి, ఆశీర్వదించి శాసన మండలి కి పంపిస్తే నేను అసెంబ్లీలో, ఆయన శాసన మండలి లో ప్రజా సమస్యలపై ప్రభుత్వం తో కొట్లాడతామని చెప్పారు. ఎప్పుడూ బీఆర్ఎస్ గెలిచే ఈ సీటు ను మళ్లీ బీఆర్ఎస్సే గెలవబోతుందని స్పష్టం చేశారు. సమయం తక్కువుగా ఉన్నందున ప్రతి గ్రాడ్యుయేట్ గడప తట్టి, ఓట్లు అడగాలని అన్నారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పనైపోయిందని, కాంగ్రెస్ అంటేనే దగా.. మోస మని ప్రజలకు స్పష్టమైన క్లారిటీ వచ్చిందన్నారు. బస్ తప్పా అన్నీ తుస్సేనని తేలిపోయింద న్నారు.నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ అందె వేసిన చేయి అన్నారు. వంద రోజులు దాటినా ఒక్క హామీ పత్తా లేదన్నారు. మహిళలకు రూ.2500, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, అవ్వా తాత కు రూ.4 వేల పెన్షన్, స్కూటీ లు, విద్యార్థు లకు రూ.5 లక్షల భరోసా కార్డు, తదితరవన్నీ అబద్ధాలేనని తేలిపోయిందని తెలిపారు. నమ్మి ఓట్లు వేస్తే అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ పాలన ఇక వద్దు రా నాయనా.. అని ప్రజలు అంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంతా రివర్స్ లో ఉందని ధ్వజమెత్తారు.మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు విజ్ఞతతో ఆలోచించి ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయడమంటే వారి అబద్దాలను కూడా అంగీకరించడమే అవుతుందని అన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చిందని అన్నారు. మునమంతా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారిమేనని, రైతు బిడ్డకు ఓటేసి,నిద్రపో తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని అన్నారు.ఆనాడు కాంగ్రెస్, బీజేపీ కుట్రల ఫలితంగా జిల్లాలోని ఏడు మండలాలను ఏపీకి అప్పగించాల్సి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇప్పుడు హైదరాబాద్ విషయంలో కుట్రలు చేస్తున్నారని, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడంతో పాటు మరో 10 ఏళ్ళు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా చేయాలనే కుట్రలు చేస్తున్నా రని, హైదరాబాద్ లేని తెలంగా ణా తల లేని మొండెం లాంటిదని హరీశ్ రావు అన్నారు.ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ లో రైతు కుటుంబంలో పుట్టి పెరిగి, ఉన్నతమైన స్థానాన్ని వదులుకొని ప్రజా సేవ కోసం వచ్చిన రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించా లని కోరారు.నీతి,నిజాయితీ పరుడు , విద్యావంతుడని అన్నారు. ప్రజల్ని అన్నింటా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయాలని అన్నారు.

అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించి శాసన మండలి కి పంపిస్తే ప్రజా గొంతుకనై గర్జించి, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కి ఓటేస్తే ఆయన ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నిస్తారని అన్నారు. హామీలపై, జీవో 46 పై ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ ను నిలదీశారు. సమాజానికి మంచి చేయాలనే తపనతో వచ్చిన తనకు ఒక్క అవకాశం ఇస్తే నేనేంటో రుజువు చేసుకుంటానని అన్నారు. జీవో 46 కి సంబంధించి న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. వేల మంది నిరుద్యోగులతో వెళ్లి సీఎం ఇంటి ముందు కూర్చుంటామని చెప్పారు. ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా వచ్చిన గౌరవ వేతనం, ఇతర అన్ని రకాల బెనిఫిట్స్ ను సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, నిరుద్యోగు లకు ఖర్చు చేస్తానని వెల్లడిం చారు.బోనకల్లు లో జరిగిన సమావేశాలకు పెద్ద ఎత్తున పట్టభద్రులు హాజరు కావడం విశేషం బోనకల్లు లో జరిగిన సమావేశానికి జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు అధ్యక్షత వహించారు. బోనకల్లులో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు,పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,మధిర నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామ్మూర్తి,మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,జెట్పీటీసీ, ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

---

## నేటితో ముగియనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)

ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం సెలవు ప్రకటించింది. ఓటు హక్కు వినియోగించుకోడానికి వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రకటించింది. ఈ నిర్ణయంతో నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, సిద్ధిపేట్ జిల్లాల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సెలవు లభించనున్నది. ప్రైవేటు కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రం సెలవు ఇవ్వడానికి ఈసీ నిబంధనలు లేవని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే ఓటు వేసేందుకు వీలుగా పని గంటల్లో వెసులుబాటు కల్పించాలని, ప్రత్యేక పర్మిషన్ ఇవ్వాలని యాజమాన్యాలకు సూచించింది.

---

# డిసీసీని మారుస్తారా?

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఫామ్‌లు ఇచ్చేది నేనే అని ఎమ్మెల్యే అనడంతో అందరిలో ఉత్కంఠ
- కొత్త డిసిసి అధ్యక్షుడు ఎవరనే దానిపై జోరుగా చర్చ

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:**

వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని మారుస్తారా.? అనే చర్చ జోరుగా వినిపిస్తోంది. ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యాఖ్యలతో డిసీసీ ని మార్చే అవకాశాలున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. సాధారణంగా అయితే స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులకు డిసిసి అధ్యక్షుడు బి ఫామ్ లు ఇచ్చే ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఈ ప్రక్రియ అంతా వెళ్లే కనసన్నల్లోనే ఇన్నాళ్లు నడిచేది. కానీ వనపర్తికి ప్రస్తుతం ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటుగా క్యాబినెట్ హెూదా లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఉన్నారు. ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ జడ్పిటిసిగా కొనసాగుతూ చిన్నారెడ్డికి సన్నిహితుడిగా మెలగడంతోపాటు ఎమ్మెల్యే నిర్వహించే ఏ కార్యక్రమానికి కూడా డిసిసి అధ్యక్షుడు హాజరై కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే తనను పట్టించుకోవడంలేదని కనీసం సమాచారం కూడా ఇవ్వకపోగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వాడిని కావడం వల్లనే అవమాన పరుస్తున్నాడని పలు సందర్భాల్లో తన మనోగతాన్ని స్పష్టం చేసిన సంఘటనలు తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత మరుసటి రోజున ఎమ్మెల్యే తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేగా బి ఫామ్ లు ఇచ్చేది నేనే.. అభ్యర్థులను గెలిపించుకునేది కూడా తానేనని చెప్పడం పట్ల డిసీసీ ని మార్చేందుకు ఎమ్మెల్యే పావులు కదుపుతుండడంతో ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ జరిగింది. డిసిసి ని మారిస్తే ఎమ్మెల్యే ఎవరికి అవకాశం ఇస్తారు.. ఎవరికి ఆ బాధ్యతలు కట్టబెడతారని అంతటా చర్చ జరుగుతోంది. తనకు అనుకూలమైన వ్యక్తికి డిసీసీ ని ఇవ్వడం ద్వారా రానున్న స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో తాను మాట ఇచ్చిన అభ్యర్థులకు బి ఫామ్ లు ఇచ్చేందుకు అణువుగా డిసిసి నియామకానికి పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ దశలో ఎమ్మెల్యేకు సన్నిహితులైన ఒక ఎస్సీ సామాజిక వర్గం, మరో ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల్లో ఎవరికో ఒకరికి డిసిసి ఇస్తారనే చర్చ ఎమ్మెల్యే వర్గీయుల్లో ముందుగానే శుభాకాంక్షలు తెలిపే వరకు చెక్కర్లు కొట్టింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా గత ఏడాది రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మెజారిటీ నాయకుల కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజేంద్ర ప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా చీర్ల విజయ చందర్ లను నియమించారు. ఇందులో చిన్నన్నకు అనుకూలంగా ఉన్న కమిటీ బాధ్యులలో పట్టణ అధ్యక్షుడు మినహా డీసీసీ అధ్యక్షుడి బాధ్యతల నుంచి తప్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.



## గ్రూప్1 విద్యార్థులు నిర్ణీత సమయానికే పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాసే విద్యార్థులు నిర్ణీత సమయానికే పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలతో కూడిన ప్రకటనను ఆన్లైన్ లో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఉదయం 10:30 నుండి 1.00 గంట వరకు జరిగే పరీక్షకు విద్యార్థులు ఉదయం 10 గంటలలోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని లేదంటే నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు.



## పేద ప్రజలకు గొప్ప వరం సీఎంఆర్ఎఫ్

- 45వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ పరిధిలో శ్రీరామ కాలనీలో నివాసం ఉంటున్న రమేష్ అనే వ్యక్తి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు తెలుసుకొని రమేష్ పేద కుటుంబం కావడంతో వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రమేష్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో సీఎం సహాయనిధి నుండి 45 వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు ఆశయాలను కొనసాగిద్దాం

- అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు
- ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, కుటుంబీకులు, ప్రముఖులు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జయరాములు ఆశయాలను కొనసాగిద్దామని పలువురు ప్రముఖులు వెల్లడించారు. శుక్రవారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ నేతృత్వంలో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రికుంట సమీపంలోని పాల కేంద్రం దగ్గర ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన వర్ధంతి సభతో పాటు బీసీ సదస్సుకు వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రముఖులు పాల్గొని జయరాములు అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. బీసీలకు దామాషా ప్రకారం చట్టసభల్లో గాని, రాబోవు స్థానిక సంస్థల్లో గాని వాటాలు పెంచి రాజకీయ చైతన్యం మరింత తీసుకురావాల్సిన అవసరం ఎం[illegible]ఉందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు ముఖ్య వక్త ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ స్వేరో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ హైకోర్టు న్యాయవాది ప్రతాప్ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు రామకృష్ణ టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు వనపర్తి గద్దర్ రాజా రామ్ ప్రకాష్ జయరాములు కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బార్ అసోసియేషన్ అడ్వకేట్లను అభ్యర్థించిన నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మే 24:**

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డిని ఆశీర్వదించాలని నియోజకవర్గ యువనేత సిద్దార్థ బార్ అసోసియేషన్ సభ్యులను కోరారు. మిర్యాలగూడ పట్టణం, కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, బీ.ఆర్.ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారితో కలిసి యువనేత సిద్ధార్థ బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఏనుగుల రాకేష్ రెడ్డికి, క్రమ సంఖ్య - 03లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వేలాద్రి, సీనియర్ న్యాయవాదులు ఎల్లయ్య, రవి నాయక్, కొంక వెంకన్న, నాయకులు పునాటి లక్ష్మీ నారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, ఎం.డి షోయబ్, గుండెబోయిన చందు యాదవ్, గౌస్, జెర్రిపోతుల రాములు గౌడ్, బాలే షహీద్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## శ్రీనివాస్ మృతి కంటోన్మెంట్‌కు తీరని లోటు..



- శ్రీ గణేష్ ప్రగడ సంతాపం

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

బొల్లారం డౌటాన్ బజార్‌లోని శ్రీహనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ శ్రీనివాస్ మృతి పట్ల కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ తీవ్ర దిగ్భ్రంది వ్యక్తం చేశారు. అయన మృతి తీరని లోటని అన్నారు. బొల్లారం లోని అయన నివాసానికి వెళ్లి మృత దేహంనికి పుష్ప గుచ్చాలు ఉంచి.. నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో రక్త చరిత్ర

- హత్యలకు వెనకాడని బీఆర్ఎస్ పార్టీ నేతలు?
- అచ్చంపేట నడిబొడ్డులో కత్తులు, కర్రలతో కాంగ్రెస్ నేతపై హత్యాయత్నం దాడి
- ఫ్యాక్షనిజంలో మరో రాయలసీమగా మారుతున్న నాగర్ కర్నూల్ జిల్లా
- ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేతలు
- దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- రౌడీ ఇజాన్ని నిర్మూలించేందుకు చట్టం తన పని తను చేసుకుంటు పోతుంది: ఎమ్మెల్యే
- ఐదుగురిపై కేసు నమోదు కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు...
- అచ్చంపేట ఎస్సై రాము







**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మే 24:**

నల్లమల్ల అంటేనే అందరికీ గుర్తొచ్చేది మంచితనం, స్నేహభావం, కవులు, కళాకారులు, మేధావులు, విద్యావంతులు ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతంలో ఒక్కసారిగా రాజకీయ అలజడితో ఫ్యాక్షనిజానికి తెరలేపుతూ.... రాజకీయంగా దాడులకు ప్రతిదాడులుగా చేసుకునేందుకు ముందుకు వెళ్తున్నారు. నల్లమల్ల అచ్చంపేటలో రక్త చరిత్రగా మారుతుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకప్పుడు రాయలసీమలోనే రౌడీజా%శీ%, గుండాయిజా%శీ%, ఫ్యాక్షనిజాలు ఉండేవి. అలాంటిది నాగర్ కర్నూల్ జిల్లాలో రాజకీయపరంగా మనుషుల%శీ% అని కూడా లెక్కచేయకుండా దాడులకు పూనుకుంటున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం నడిబొడ్డులో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు లాలూ యాదవ్ పై బీఆర్ఎస్ పార్టీ రెండో వార్డు కౌన్సిలర్ సుంకరి (నిర్మల) భర్త బాలరాజ్ కత్తులు, కర్రలతో అత్యాయత్నం కి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఇరు పార్టీల నేతలు గొడవకు దిగడం పట్ల పోలీసులు దగ్గరుండి సర్దుమనిగించే ప్రయత్నం చేశారు. లాలు యాదవ్ పై కత్తులు కర్రలతో దాడి చేసిన విషయం తెలుసుకొని తక్షణమే అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తరలించారు. లాలు యాదవ్ పై కత్తితో అత్యాయత్నం చేసిన సుంకరి బాలరాజ్ పై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం చవిచూసిన సందర్భంగా మళ్లీ ఎంపీ ఎలక్షన్లో ఎక్కడ ఓడిపోతామన్న భయంతో దాడులకు ప్రేరేపిస్తూ రౌడీలా, గుండాల వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈనెల 14వ. తేదీన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ భర్తపై దాడికి పాల్పడడంతో ఇరువురు పై కేసు నమోదు కావడం జరిగింది. ఆ కేసులో మొన్నటి వరకు జైల్లో వుండి బయటకు వచ్చిన లాలు యాదవ్ పై బీఆర్ఎస్ పార్టీ నేత సుంకరి బాలరాజ్ కుట్ర పెంచుకోవడం జరిగిందని పార్టీ నేతలు తీవ్రస్థాయిలో ఉండి పడ్డారు. శుక్రవారం సాయిరాం థియేటర్ సమీపంలో లాలు యాదవ్ బయటికి వెళ్తున్న విషయాన్ని గమనించి బాలరాజ్ తో పాటు మరో నలుగురు కత్తులు,కర్రలతో దాడి చేసి అత్యాయత్నం కి పాల్పడ్డారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. రౌడీఇజానీ ప్రేరేపిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహంతో నేతలు మండిపడుతున్నారు. దాడి చేసిన రౌడీ ముఖాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

మన ప్రాంతంలో దాడులకు ప్రేరేపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నేతలు నియంత పోకడ పోతున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మా కాంగ్రెస్ నేతలపై కత్తులు, కర్రలతో దాడి చేయడం హేమమైన చర్యఅన్నారు. దాడి, అత్యాయత్నానికి పాల్పడిన రౌడీ ముఖాలపై చట్టం తన పని తను చేసుకుంటూ పోతుందని తెలిపారు. అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లాలు యాదవ్ పరామర్శించారు. అధైర్య పడకు నేనున్నాను మీ వెంట అంటూ ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఓటమి భయంతోనే ఇలాంటి రౌడీయిజాలకి ఆజ్యం వస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

## ఐదుగురుపై కేసు నమోదు.. రిమాండ్‌కు తరలింపు: రాము (అచ్చంపేట ఎస్సై)

శుక్రవారం కాంగ్రెస్ నాయకుల పై దాడికి పూలుకొని అత్యాయత్నానికి పాల్పడిన సుంకరి బాలరాజ్, సుంకరి లింగం, మాదాసు రాజు, విష్ణుతో పాటు మరో వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రాము తెలిపారు. ఈ విధంగా ఆ అయిదుగురిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు.







# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు ఖాయం..

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే24:**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్లో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బిజెపి ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీమంత్రి బిజెపి నేత ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేదా రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. 7500 కోట్ల బకాయితో ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో మా జీతాలు ఆగిపోయాయని ఆర్థికంగా మేము ఎంతో నష్టపోతున్నామని లెక్చరర్స్ మీటింగ్ హాల్లోకి వస్తున్న క్రమంలో మాతో విన్నవించుకున్నారని అన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని అన్నారు.. తెలంగాణలో నిరుద్యోగులకు ఎన్నికల ముందు నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని అన్న కాంగ్రెస్ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో నిరుపేదలు ఆస్తులు అమ్మి వైద్యం చేయించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు వైద్యం ఖర్చులు పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు ఇవ్వడానికి ఉంటాయా అని ప్రశ్నించారు. ఆరు నెలల్లో 6 గ్యారంటీలు అమలు చేయలేక అతి తక్కువ కాలంలో సీఎం రేవంత్ రెడ్డి అబాస్ పాలయ్యారని అన్నారు. పార్లమెంట్లో 543 సీట్లు ఉండగా ప్రధాని పదవి రావడానికి 280 సీట్లు గెలిపించుకుంటే ప్రధాని అయ్యే అవకాశం ఉంటే, 70 నుంచి 80 సీట్ల వరకు గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం సాధ్యమేనా అని అన్నారు. ప్రశ్నించే గొంతుక భారతీయ జనతా పార్టీకే ఉంటుందన్నారు. ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు చేసి ఢిల్లీకి తరలిస్తుందని సాక్షాత్ మోడీ, అమిత్ షాలే తెలిపారని అన్నారు. మోడీ మళ్లీ దేశ ప్రధాని కావాలి దేశ ప్రశాంతత, రక్షణ బాధ్యత మోడీ వల్లే సాధ్యమవుతుందని అన్నారు 17 సీట్లకు 12 సీట్లు బిజెపి గెలిపించుకుంటుందని, సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఏ ఎన్నికలు వచ్చినా బిజెపినే గెలుస్తుందని ఎగిరే జెండా కాషాయపు జెండా మాత్రమేనని అన్నారు. కరోనా సమయంలో ఒక్కొక్కరికి మూడు వాక్సిన్లను ఇచ్చిన ఘనత మోడీదేనని, నేషనల్ హైవేస్, అయోధ్య రామ మందిరం నిర్మించి ప్రపంచ దేశాలలో స్ట్రాంగ్ లీడర్ నరేంద్ర మోడీ అని భారత్ లో ఎక్కడ నివసించిన ఐయామ్ ఇండియన్ అని గర్వంగా చెప్పుకునే సామర్థ్యం భారతీయులకు కల్పించింది మోడీ వల్లేనని అన్నారు. 40 ఏండ్లుగా ఎత్తిన జెండా దించకుండా పని చేసిన బిడ్డ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రభారీ కసిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తొర్రూర్ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా నాయకులు రంగు రాములు, కొలుపుల శంకర్, దొంగరి మహేందర్, సుంకరనేని కోటేశ్వర్, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, మోడపల్లి సోమన్న, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, బొమ్మనబోయిన సుధాకర్, అలిసేరి రవిబాబు, కస్తూరి పులిందర్, ఉపేందర్ సత్తన్న, గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, పప్పు శెట్టి సంతోష్ శివ తదితరులు పాల్గొన్నారు.